# 4

# సంగీతము మరియు సంఘ పితరులు

రెండవ శతాబ్దము నందలి రచయితలు దైవావేశము వలన ప్రేరేపించబడిన వారు కాదు. అదే విధముగా వారి యొక్క వ్యాఖ్యానము ఏవియు ఇరువది ఒకటవ శతాబ్దపు సంఘమునకు అధికార పూర్వకమైనవికావు. అయితే, వారి యొక్క రచనలలో అపొస్తలులు తరువాత వెనువెంటనే వచ్చిన దినములలోని సంఘమును గూర్చి తెలియజేయబడును. వారు క్రొత్త నిబంధన గ్రంథకర్తలు ఉపయోగించిన గ్రీకు భాషను మాట్లాడిరి మరియు చదివిరి. అందుచేత, గ్రీకులో వ్రాయబడిన గ్రంథములను మరియు పత్రికలను ఎట్లు వారు అర్థము చేసుకొనిరో గమనించుటకు సహకారులుగా వాటిని మనము కనుగొనగలము.

సుమారు క్రీ.శ. 110, ప్లినీ (Pliny) బితూనియకు గవర్నరుగా నుండెను. అది నల్ల సముద్రమునకు దక్షిణము దిక్కుగా నుండెను. అతడు రోమా చక్రవర్తియగు ట్రాజెన్ (Trajan) క్రైస్తవులతో తన ప్రాంతములో ఎట్లు వ్యవహరించవలెనో తెలిసికొనుటకు వ్రాసెను. ఎన్నడును క్రైస్తవ కూడికకు హాజరవ్వని ఒక అన్య గవర్నరు, ఆరాధనా కార్యక్రమము యొక్క సంగతులను యెరిగియుండడని భావించబడును. ఆయన ఎరిగినది ఏమైయున్నది, అతడు క్రైస్తవులను గూర్చి మౌలిక పరిశోధనచే తెలిసికొనెను. అతనికి అందించబడిన సమాచారము నుండి, క్రైస్తవులు “వారమునందలి ఒక నిర్ణీత దినము నందు వెలుగు రాకముందే కూడుకొనిరి; మరియు దేవునికి పాడునట్లుగా క్రీస్తుకు పాటలు పాడిరి.”[1]

సాలిన్ (*psallein*) అను క్రియావాచక పదము కేవలము ఒకే ఒకసారి పితరులైన అపొస్తలుల యందు సంభవించెను. అది బర్నబాస్ కీర్తనలు 22:22ను పేర్కొనెను. అది ఈలాగు చెప్పుచున్నది, “పరిశుద్ధుల సమాజ మధ్యమున [*ekklēsia*] నేను నిన్ను పాడెదను [లేదా కీర్తించెదను].”[2] పితరులైన అపొస్తలులచే కాని లేదా తొలి బోధకులచే కాని ఎఫెసీయులకు 5:19 లేదా కొలొస్సయులకు 3:16 పేర్కొన్నట్టుగా కనిపించదు. అయినప్పటికి, ఇతర ఆరంభ ఆధారముల పాటలు పాడుట హృదయము నుండి రావలెనని నొక్కి చెప్పుచున్నవి. అలెగ్జాండ్రియాకు చెందిన క్లైమెంతు (Clement of Alexandria) ఈలాగు వ్రాసెను, “ఆయన మనలను కుమారులుగా స్వీకరించునట్లు, కేవలము మన పెదవుల నుండి కాదు, గాని మన హృదయము నుండి కూడాను, మనము ఆయనకు నిత్య స్తుతి చెల్లింతము.”[3] “ఇగ్నేషియస్ (Ignatius) రోమనులను గద్దించెను.” ప్రేమయందు సమకూడుచు, యేసుక్రీస్తు ద్వారా తండ్రికి మీరు స్తుతి (*aineite*) పాడుడి.[4] ఇగ్నేషియన్ వాద్య సంగీతము ఇతర భాగములలో వాద్య సంగీతమును ప్రస్తావించెను, కానీ ఆరాధనలో వాటిని ఉపయోగించుటను గూర్చి చర్చించలేదు. బిషప్‌నకు విధేయత చూపుట యొక్క గద్దింపునందు, ఆయన ఈలాగు చెప్పెను,

> దైవసమానులు సితారాలోని తీగలు వున్నట్టుగా ఖచ్చితముగా బిషప్‌నకు సరిపడు మీ న్యాయ సముఖమునకు వ్రాయునది. అందుచేత, మీ యొక్క సమాధానము మరియు ప్రేమయందు, యేసుక్రీస్తు గానము చేయబడెను మరియు మీరు ఒక్కొక్కరు కలిసి,

> ప్రేమయందు సమన్వయము కలిగియున్న, బృందమైతిరి, మరియు పూర్తి సమన్వయం కలిగి దేవుని కీర్తనను చేపట్టుచుండిరి. మీరు ఒక స్వరముతో యేసుక్రీస్తు ద్వారా తండ్రికి పాట పాడుదురు. అందుచేత ఆయన మీరెంటిని విందురు, మరియు ఆయన కుమారుని ముఖ్య సభ్యుడని ఖచ్చితముగా మీ యొక్క క్రియలచే గుర్తింపు నొందుదురు.[5]

జస్టిన్ మార్టర్ (Justin Martyr), ఆదివారపు ఆరాధన కార్యక్రమమును గూర్చిన తనయొక్క క్లుప్త వివరణలో, పాడుటను గూర్చి ప్రస్తావించలేదు;[6] కానీ దావీదు యొక్క కీర్తనలు పాడుటను గూర్చి అతను తెలియజేసెను.[7] మరొకచోట, కీర్తనల నుండి పేర్కొనెను: "యెహోవా మీద క్రొత్త కీర్తన పాడుడి, సర్వభూజనులారా, యెహోవా మీద పాడుడి. యెహోవా మీద పాడుడి, ఆయన నామమును స్తుతించుడి" [కీర్తనలు 96:1]; "సమస్త భూజనులారా, ఈ రక్షణ మర్మమును యెరిగిన వారలారా … పాడుడి మరియు సమస్తమునకు కర్తయైన దేవునికి స్తుతి చెల్లించుడి."[8] "పాడుటకు" రెండు పదములు, ఒడే మరియు సాలో (*ode* and *psallō*), ఇక్కడ సమానార్థములుగా ఉపయోగించబడెను.

జేమ్స్‌మెక్‌కినన్ వాద్య సంగీతము దైవాజ్ఞ సంబంధమైన వాటి నుండి కాక నైతిక సంబంధమైన వాటి నుండి పుట్టుకొని వచ్చెననుటను గూర్చిన సంఘ పితరుల యొక్క వ్యతిరేకమైన వ్యాఖ్యానములను గుర్తించెను.[9] సితార (*kithara*) అనుమతించుటను గూర్చిన క్లెమెంతు యొక్క వ్యాఖ్యానము ఆరాధన యొక్క సందర్భము కాదుకానీ, గృహము యొక్క సందర్భమైయున్నది. వాద్యము యొక్క నైతిక విలువలతో, ఆరాధనలో వాద్యమును ఉపయోగించుట ఆలోచనకు అందనిదైయున్నది. దైవాజ్ఞ సంబంధమైనంత వరకు వాటి యొక్క ఉపయోగము పై ఎటువంటి వివాదము లేదు. అది అసలు ప్రశ్నేకాదు.[10]

జాన్ చెర్‌సోష్టమ్ (c. 347–407) నాల్గవ శతాబ్దము చివరలో, ఈలాగు చెప్పెను. "ఎక్కడైతే వాద్యకారులు (*aulus* players) ఉందురో, అక్కడ క్రీస్తు వుండడు." అతను తంబూర (cymbals), నాట్యము (*auloi*, ఒక విధమైన నాట్యము), మరియు అసభ్యకరమైన పాటలను "దయ్యము యొక్క గొప్ప చెత్త కుప్పగా"[11] నుండెను. పిల్లనగ్రోవి, నాదము మరియు సితారా వాయించు వారికి, తమ వ్యాపారమును మాను వరకు బాప్తిస్మము నిరాకరించబడెను.[12] వాద్యములు అనైతికతో మరియు అన్యుల కర్మకాండలతో సంబంధమును కలిగియున్నవి. క్లెమెంతు కేవలము తంతివాద్యము మరియు సితార *lyre* and *kithara*ను ఇంటి సంగీతము నందు అనుమతించెను.

జేమ్సుమెక్‌కినన్ (James McKinnon), ఒక్క సంఘ పితరుడు సంఘ ఆరాధన కూడికలయందు వాద్యములను ఉపయోగించుటను ఖండించలేని దానిని నొక్కి చెప్పెను.[13] సంఘములో వాద్యములు ఉపయోగించుట పైనున్న వివాదము ప్రతిపక్షపు మాటలు ఉత్పన్నము కాలేదని అతను గమనించెను. విందులు, నాటకశాల ప్రదర్శనములు మరియు వివాహకార్యములు చర్చనీయాంశములైయున్నవి.

> గమనింపుము మొదటి రెండు శతాబ్దములు … కీర్తనలతో మాత్రమే స్తుతించుట వుండెడిది మరియు అన్యసమాజము లేదా గుంపు యొక్క వాద్యములు ప్రస్తావించబడలేదు …
>
> మూడవ మరియు నాల్గవ శతాబ్దముల వరకు వాద్యములను వ్యతిరేకించు బోధ వృద్ధిచెందలేదు.[14]

టెర్టులియన్ (Tertullian) క్రైస్తవులు నాటకశాల వాద్యములను ఉపయోగించుటను అసహ్యించుకొనిరని పేర్కొనెను.[15]

ఐదవ శతాబ్దము నాటికి, యూదుల యొక్క అపరిపక్వతను బట్టి వాద్యములు వారికి అనుమతించబడెనని నాయకులు వాదించుచుండిరి, కానీ జంతుబలులు వంటి వాటివలె మిగతా అపరిపక్వ క్రియలు సంఘము నుండి మినహాయించబడెను.[16] ఇవి, క్రొత్త నిబంధనకు విరుద్ధముగా, వాద్యము ఉపయోగించుట పాత నిబంధనతో సంబంధము కలిగియున్నవి.[17]

సూచనలు

[1]Pliny *Pliny's Epistles* 10.96. [2]Barnabas *Epistle of Barnabas* 6. [3]*2 Clement* 9.10. [4]Ignatius *Epistle to the Romans* 2. [5]Ignatius *First Epistle to the Ephesians* 4. [6]Justin Martyr *1 Apology* 67. [7]Justin Martyr *Dialogue with Trypho* 29. [8]Ibid., 74. [9]James McKinnon, "The Meaning of the Patristic Polemic Against Musical Instruments," *Current Musicology* (Spring 1965): 72. [10]Ibid.

[11]John Chrysostom *Homilies on First Corinthians* 12:11. [12]*Apostolic Constitutions* 8:31. [13]McKinnon, 71. [14]Ibid., 74. [15]Tertullian *The Shows* 10. [16]Theodoret *Questions and Answers for the Orthodox* 61:1353. [17]McKinnon, 76-77.